: www.aknu.edu.in
: nannayavani@aknu.edu.in
: nannayanewstv
: Adikavi Nannaya University
: 9701293231

For Internal Circulation Only

నన్నయ వాణి

An in-house Weekly Newsletter
ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్
Accredited by NAAC with 'B+' Grade, ISO 9001 : 2015 & AICTE Certified

గౌరవ సంపాదకులు
ఆచార్య కొప్పిరెడ్డి పద్మరాజు
ఉపకులపతి

ప్రధాన సంపాదకులు
ఆచార్య గోడి సుధాకర్
కులసచివులు

సంపాదకులు
డా.తలారి వాసు
సహాయాచార్య
తెలుగు శాఖ
పువ్వల ఆనంద్
ప్రజా సంబంధాల అధికారి
కోఆర్డినేటర్, మీడియా సెల్

సంపుటి : 4 | సంచిక : 12 | 18-12-2023 | పుటలు : 4

RAJAMAHENDRAVARAM
SOUTH WEST ZONE INTER UNIVERSITY
WEIGHTLIFTING CHAMPIONSHIPS 2023-
2023

మెన్ టీమ్ ఛాంపియన్షిప్ విన్నర్స్ తిరువళ్ళూరు యూనివర్సిటీ

నన్నయలో వెయిట్ లిఫ్టింగ్ పోటీలు విజయవంతం

- మెన్ బెస్ట్ లిఫ్టర్ ఆకాష్ శ్రీనివాస్ గౌడ్ నాందేడ్ యూనివర్సిటీ
- ఉమెన్ బెస్ట్ లిఫ్టర్ బి.రాజేశ్వరి, ఆదికవి నన్నయ యూనివర్సిటీ
- మెన్ టీమ్ ఛాంపియన్షిప్ విన్నర్స్ తిరువళ్ళూరు యూనివర్సిటీ
- ఉమెన్ టీమ్ ఛాంపియన్షిప్ విన్నర్స్ మంగళూర్ యూనివర్సిటీ
- విజేతలకు ట్రోఫీలను అందించిన వీసీ పద్మరాజు

ఆదికవి నన్నయ యూనివర్సిటీలో నాలుగు రోజుల పాటు జరిగిన సౌత్ అండ్ వెస్ట్ ఇంటర్ యూనివర్సిటీ వెయిట్ లిఫ్టింగ్ పోటీలు విజయవంతంగా ముగిశాయి. మంగళవారం ఉదయం మెన్ 96,102, 109, 109o కేజీల కేటగిరిలో వెయిట్ లిఫ్టింగ్ పోటీలు జరిగాయి. ఈ పోటీలలో మెన్ విభాగం నుండి 96 కేజీ కేటగిరిలో జైన్ యూనివర్సిటీ అలోక్ యాదవ్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎ.కోమల్ కార్తీక్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎం.అశోక్ లు మొదటి మూడు స్థానాల్లో విజేతలుగా నిలిచి బంగారు, వెండి, కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు. 102 కేజీ కేటగిరిలో ఆదికవి నన్నయ యూనివర్సిటీ జె.మధుబాబు, కర్నాటక్ యూనివర్సిటీ ఎన్.నింగనగౌడ్, తిరువళ్ళూరు యూనివర్సిటీ ఎం.రాకేష్ లు మొదటి మూడు స్థానాల్లో విజేతలుగా నిలిచారు. 109 మంగళూరు యూనివర్సిటీ ప్రత్యూష్, రాజస్థాన్ యూనివర్సిటీ దేవేంద్రసింగ్, కవియిత్రి బహినాబాయి చౌదరి యూనివర్సిటీ భోయ్ విష్ణు కైలాస్ లు తొలి మూడు స్థానాల్లో విజేతలుగా నిలిచారు. 109 o కేజీ కేటగిరిలో జై నారాయణ్ వ్యాస్ యూనివర్సిటీ వినోద్ లకాని, జైన్ యూనివర్సిటీ కుశాల్ గౌడ్, పాండిచ్చేరి యూనివర్సిటీ జి.యోగేష్ లు మొదటి మూడు స్థానాలలో నిలిచి బంగారు వెండి కాంస్య పతకాలను సాధించారు. అనంతరం జరిగిన ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య కె.పద్మరాజు హాజరై ఆదికవి నన్నయ యూనివర్సిటీ లో నాలుగు రోజుల పాటు జరిగిన సౌత్ అండ్ వెస్ట్ ఇంటర్ యూనివర్సిటీ వెయిట్ లిఫ్టింగ్ మెన్ అండ్ ఉమెన్ పోటీలు జయప్రదమయ్యాయని అన్నారు. క్రీడాస్ఫూర్తితో వివిధ రాష్ట్రాల నుండి హాజరై మెన్ అండ్ ఉమెన్ లిఫ్టర్స్ తమ ప్రతిభను కనపరిచారని తెలిపారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ చరిత్రలో ఈ జాతీయ క్రీడాపోటీలు మైలు రాయిగా నిలుస్తాయన్నారు. పోటీలను విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన విశ్వవిద్యాలయ సిబ్బందికి, సహకారులకు అభినందనలు తెలిపారు. దేశంలోని సౌత్ అండ్ వెస్ట్ రాష్ట్రాల వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారులకు ఆదికవి నన్నయ యూనివర్సిటీ వేదిక కావడం హర్షనీయమన్నారు. ఈ నేషనల్ పోటీల ద్వారా ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఔన్నత్యం దేశవ్యాప్తంగా విరాజిల్లిందన్నారు. అనంతరం వివిధ కేటగిరీలలో ప్రతిభ కనపరచిన బెస్ట్ లిఫ్టర్స్ కు ట్రోఫీలను అందజేసారు. మెన్ బెస్ట్ లిఫ్టర్ గా ఆకాష్ శ్రీనివాస్ గౌడ్ నాందేడ్ యూనివర్సిటీ, ఉమెన్ బెస్ట్ లిఫ్టర్ ఆదికవి నన్నయ యూనివర్సిటీ బి.రాజేశ్వరి, అతిథుల చేతుల మీదుగా ట్రోఫీలను అందుకున్నారు. మెన్ టీమ్ ఛాంపియన్షిప్ విన్నర్స్ గా తిరువళ్ళూరు యూనివర్సిటీ, రన్నర్స్ గా మంగుళూర్ యూనివర్సిటీ ట్రోఫీలను సాధించారు. ఉమెన్ టీమ్ ఛాంపియన్షిప్ విన్నర్స్ గా మంగళూర్ యూనివర్సిటీ, రన్నర్స్ గా సావిత్రిబాయి పూలే యూనివర్సిటీ ట్రోఫీలను కైవసం చేసుకున్నాయి. స్ట్రాంగ్

WEIGHTLIFTING CHAMPIO
(Men & Women)
12th December, 20

ఉమెన్ బెస్ట్ లిఫ్టర్ ఆదికవి నన్నయ యూనివర్సిటీ బి.రాజేశ్వరి

WEIGHTLIFTING CHAMPIONSHIPS 2023

మెన్ బెస్ట్ లిఫ్టర్ నాందేడ్ యూనివర్సిటీ ఆకాష్ శ్రీనివాస్ గౌడ్

- మిగతా 2లో..

ఉపకులపతి ఉవాచ

అభినందన

సౌత్ మరియు వెస్ట్ జోన్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలను మన విశ్వవిద్యాలయంలో నిర్వహించడం ఎంతో విశేషమైన విషయం. 11 రాష్ట్రాల్లో 90 విశ్వవిద్యాలయాల నుండి 800 మంది వెయిట్ లిఫ్టర్స్, కోచ్, సహాయకులు,రిఫరీస్,టీమ్ మేనేజర్స్ మొత్తం వేయి మంది నన్నయ ప్రాంగణంలోకి అడుగుపెట్టి ఈ పోటీలలో పాల్గొని శరీర దృఢత్వం, ఫిట్నెస్ వంటి విషయాల ద్వారా క్రీడా స్ఫూర్తిని, ఆరోగ్య రక్షణను అంతర్లీనంగా అందించారు. చాలా చక్కని ప్రతిభను కనబరిచారు. విజేతలు మంచి గుర్తింపును పొందారు.

నాలుగు రోజులపాటు ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలను అందించిన వారందరికీ మరియు విశ్వవిద్యాలయ సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇటువంటి పోటీలు ఒక్క క్రీడా స్ఫూర్తినే కాకుండా జాతీయ సమైక్య భావనను అందిస్తాయి. టీమ్ వర్క్ చేయటానికి,నిర్వహణ అనుభవాలను పొందటానికి కూడా దోహదం చేస్తాయి. అటువంటి అవకాశం నన్నయ విశ్వవిద్యాలయానికి లభించినందుకు సంతోషిస్తున్నాను. ఈ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులందరికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

ఆచార్య కె.పద్మరాజు



HANUMAN(Has lifted the sanjivini mountain and he also performed long jump with it.)

--- Valmiki Ramayan

సంపాదకీయం

పలుకే బంగారమాయెనా..

మాట అంటే పలుకే కదా. పదాల సమూహమే కదా. నిరంతరం మనం ఎంపిక చేసుకునే పదాలే మన గమ్యాన్ని నిర్ణయిస్తాయంటారు రాబిన్స్. మనం ఏ పదాలనైతే పదేపదే పలుకుతుంటామో అవి మనలోనే భాగమవుతాయి. అందువల్ల మనం మాట్లాడే ముందు పదాలను శ్రద్ధగా ఎంపిక చేసుకోవాల్సిన అవసరముంది.

శబ్దానికి అనూహ్యమైన శక్తి ఉంది. శబ్దశక్తి అంటాం. మనిషిని నిలబెట్టేది, పడగొట్టేది మాటే కదా! పదాలు ప్రకాశవంతమైన భవిష్యత్తును అందిస్తాయి.వచ్చిన అవకాశాన్ని జారిపోయేలా కూడా చేస్తాయి. మనిషి మాట్లాడే మాటలే అతనిపై నమ్మకాన్ని బలోపేతం చేస్తాయి.జంగిల్ బుక్ రాసిన నోబెల్ పురస్కార గ్రహీత రుడ్యార్డ్ క్లిప్పింగ్ 'మానవాళి ఉపయోగించే మాదకద్రవ్యాలన్నింటికంటే మాట్లాడే పదాలే శక్తివంతమైన మాదకద్రవ్యం' అంటారు.

ప్రతికూలమైన, వ్యతిరేకమైన పదాల్ని ఎన్నుకుని మాట్లాడే వ్యక్తులు అభివృద్ధి చెందే వ్యవస్థకు హానికరమైన వారు. వారి మాటల వల్ల సానుకూల దృక్పథం కలిగిన వారు కూడా తటస్థంగా ఉండిపోతారు లేదా అటువంటి సమూహంలో చేరిపోతారు. ఒకటి మాత్రం నిజం. ప్రతికూలమైన పదాలు ప్రయోగించే వ్యక్తుల ఫలితాలు కూడా ప్రతికూలంగానే ఉంటాయి. వ్యక్తి మాట్లాడే పదాలే అతని మనోస్థితిని, స్వభావాన్ని, వైఖరిని ప్రతిబింబిస్తాయి. తీవ్రమైన కోపంతో, ఈర్ష్యతో రగిలిపోతూ ఎదుటివారిని దూషించే సమయంలో మనిషి హావభావాల్లో, ప్రవర్తనలో నాటకీయమైన మార్పులు కలుగుతాయి. శరీరంలో రక్త పోటు కూడా అధికమవుతుంది. శరీరం ఉద్రేకంతో ఊగిపోతుంది. ఏం మాట్లాడుతున్నారో, ఎవరి గురించి మాట్లాడుతున్నారో మర్చిపోతారు. పదాల ప్రయోగ తీవ్రత పెరిగే కొద్దీ ఉద్రేకం కూడా తీవ్రతరమవుతుంది. భాష ఉద్రేక పరుస్తుంది, శాంత పరుస్తుంది కూడా.

ప్రతికూలమైన ఉద్వేగాన్ని పోగొట్టుకుని మానసికంగా కుదుట పడటానికి సూత్రం ఏమిటంటే ఎదుటివారి గురించిన ఆలోచనను తగ్గించుకోవటమే.ఎదుటివారిని భూతద్దంలో చూడటం మానేయటమే. ఒంటరిగా ప్రశ్నించుకుంటే తానేంటో ప్రతి మనిషికి అర్థమవుతుంది. "నిన్ను నీవు తెలుసుకో!"మంటారు అరిస్టాటిల్.

నోటి నుండి వెలువడే ఆనందకరమైన పదాలే మనల్ని ఉత్తేజంగా ఉరకలు వేయిస్తాయి. సంతోష తీరాల వైపుకు నడిపిస్తాయి. ఇతరుల పట్ల సానుకూలంగా స్పందించే ప్రతి మనిషి తన పట్ల కూడా తాను సానుకూలంగా ఉంటాడు. మసకబారిన అద్దంలో నుంచి చూసిన ప్రకృతికి, స్వచ్ఛమైన అద్దంలో నుంచి చూసిన దృశ్యానికి ఎంత తేడా ఉంటుందో మనిషి తాను ప్రయోగించే పదాలు కూడా అంతే. మనం ఎన్నుకున్న పదాలే మనల్ని అటువైపునకు నడిపిస్తాయి.

మాటే మంత్రం! మాటే మిత్రుడు! మాటే శత్రువు!

నన్నయలో వెయిట్ లిఫ్టింగ్ పోటీలు విజయవంతం

EIGHTLIFTING CHAMPIONSHIPS

స్ట్రాంగ్ మెన్ గా జైన్ యూనివర్సిటీ అలోక్ యాదవ్

GHTLIFTING CHAMPIONSHIPS

స్ట్రాంగ్ ఉమెన్ కాకతీయ యూనివర్సిటీ ఎం.అనుషా

(మొదటి పేజీ నుంచి)

మెన్‌గా జైన్ యూనివర్సిటీ అలోక్ యాదవ్, స్ట్రాంగ్ ఉమెన్‌గా కాకతీయ యూనివర్సిటీ ఎం.అనుషా ట్రోఫీలను కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ఏఐయు అబ్జర్వర్ మజర్ ఉల్ ఖమర్, జి.ఎస్.ఎల్.అధినేత గన్ని భాస్కరరావు, ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ డా.ఎన్.సుగుణ, వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ బడేటి వెంకటరామయ్య, జె.ఎన్.టి.యు.కె. పీడీ జి. శ్యామ్ కుమార్, ప్రిన్సిపాల్ డా.కె.సుబ్బారావు, ప్రోగ్రామ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డా.బి.రామ్ గోపాల్, వెయిట్ లిఫ్టింగ్ అడ్వైజరీ మెంబర్ పి.వి.వి.ఎస్.దొరబాబు లు వెయిట్ లిఫ్టింగ్ పోటీలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

సమష్టి కృషితో సక్సెస్

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ సిబ్బందితో పాటు దాతలు, క్రీడాప్రముఖులు, సహకారంతో సౌత్ అండ్ వెస్ట్ జోన్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలు విజయవంతంగా జరిగాయి. వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారులతో నన్నయ ప్రాంగణం ఆహ్లాదకరంగా పండుగ వాతావరణాన్ని తలపించింది. ఎన్నో సమస్యలు వచ్చిన వాటిని అధిగమించి సక్సెస్ ఫుల్ గా నాలుగు రోజుల ఈవెంట్ ను విజయవంతం చేసాం. ముందు నుండి ప్రణాళికాబద్ధంగా కమిటీలు వేసి అందరినీ భాగస్వాములను చేసాం. కమిటీ సభ్యులంతా తమకు ఇచ్చిన పనిని త్రికరణశుద్ధిగా నిర్వహించారు. ముఖ్యంగా ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు అన్ని కమిటీ వారికి సహాయకులుగా ఉంటూ సేవలందించారు. నేషనల్ స్పోర్ట్స్ ప్రోగ్రామ్ కు సహకరించిన దాతలకు,అందరికీ ధన్యవాదాలు.

ఆచార్య కె.పద్మరాజు
ఉపకులపతి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం

వీసీ ప్రోత్సాహంతో విజయవంతం

తుపాన్ కారణంగా వాతావరణం అనుకూలించక కొన్ని సమస్యలు వచ్చినా వీసీ ప్రోత్సాహంతో ముందుకు సాగి విజయవంతంగా నిర్వహించాం. ఆదికవి నన్నయ యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ కీలక పాత్ర పోషించి ఈవెంట్ విజయవంతం కావటానికి కృషి చేసారు. విశ్వనాథం భాస్కరరామ్, గన్నిభాస్కరరావు, బడేటి వెంకటరామయ్య,శ్యామ్ కుమార్ వంటి ప్రముఖులు పూర్తి సహాయ సహకారాలను అందించారు. వీసీ మార్గదర్శకంలో వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారులకు అన్ని వసతులు సమకూర్చాం. సౌత్ అండ్ వెస్ట్ జోన్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలు విజయవంతం కావడం ఆనందంగా ఉంది.

ఆచార్య జి.సుధాకర్
రిజిస్ట్రార్, ఆదికవి నన్నయ యూనివర్సిటీ

సి.టీ.ఆర్.ఐ సదస్సులో నన్నయ విద్యార్థి ప్రతిభ

ఆదికవి నన్నయ యూనివర్సిటీలో సి.టీ.ఆర్.ఐ అంతర్జాతీయ సదస్సులో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో ఓరియంటేషన్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫర్ ఫ్యూచర్ ఫార్మింగ్ అని అంశంపై చక్కని ప్రతిభ కనబరిచిన యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఈసీఈ మూడు సంవత్సరం విద్యార్థిని అడారి రామ సుకన్య ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా నిర్వాహకులు పోటీలలో విజేతగా నిలిచిన సుకన్యకు 5000 క్యాష్ ప్రైజ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. పి వెంకటేశ్వరరావు, ఐ.క్యూ.ఎ.సి డైరెక్టర్ డా.వి.పెర్సిస్, కోర్సు కోఆర్డినేటర్ బి.సుధాకర్ విభాగాధ్యాపకులు పాల్గొన్నారు.



మంచిమాట

నిన్ను అణచివేయాలని చూసిన వారి చర్యలను కూడా నీవు కళాత్మకంగా మార్చుకోవటమే వివేకం!!

– జోనాథన్ స్విఫ్ట్

నన్నయలో క్రీడాస్ఫూర్తితో కొనసాగిన వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

UNIVERSITY WEIGHTLIFTIN
MEN CHAMPIONSHIPS
9th December, 202
Organized by
VI NANNAYA UNIVERS
RAJAMAHENDRAVARAM
PRADESH, INDIA
SBI

OMEN CHAMPIONSHIPS
9th-12th December 2023
Organized by
VI NANNAYA UNIVE
RAJAMAHENDRAVA
PRADESH, INDIA
SBI

ఆదికవి నన్నయ యూనివర్సిటీలో జరుగుతున్న సౌత్ అండ్ వెస్ట్ ఇంటర్ యూనివర్సిటీ వెయిట్ లిఫ్టింగ్ పోటీలు సోమవారం మూడో రోజుకు చేరుకున్నాయి. మెన్ విభాగంలో 73,81,89 కేజీల కేటగిరిలలో మరియు ఉమెన్ విభాగంలో 64,71,76,81,87 కేజీల కేటగిరిలలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మెన్ విభాగం నుండి 73 కేజీ కేటగిరిలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఆర్.శివలింగేశ్వరసాయి, తిరువళ్లూర్ యూనివర్సిటీ మనోబాల, సావిత్రిబాయి పూలే పూణే యూనివర్సిటీ వదర్ మహదేవ్ లు మొదటి మూడు స్థానాల్లో విజేతలుగా నిలిచారు. 81 కేజీ కేటగిరిలో యూనివర్సిటీ ఆఫ్ కేలికట్ స్మిషన్ పాల్, ఎస్.ఆర్.ఎం. ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఎన్.కృష్ణభారతి, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ కె.వి.శ్రీరామ్ లు విజేతలుగా నిలిచారు. 89 కేజీ కేటగిరిలో కాసూర్ యూనివర్సిటీ జానీస్ అబ్బాస్, సావిత్రిబాయి పూలే యూనివర్సిటీ పూణే దిసాలి అబిజిత్ అంకుష్, తమిళనాడు ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎ.దినేష్ లు మొదటి స్థానాలను కైవసం చేసుకున్నారు. ఉమెన్ విభాగంలో 64 కేటగిరిలో ఆంధ్ర యూనివర్సిటీ ఎస్.పల్లవి, మంగుళూర్ యూనివర్సిటీ మంగళగంగోత్రి కౌషిక ఎల్, యోగి వేమన యూనివర్సిటీ ఎస్.మెహబూబ్ చంద్ లు మొదటి మూడు స్థానాలలో విజేతలుగా నిలిచారు. 71 కేటరిగిలో కాకతీయ యూనివర్సిటీ ఎం.అనూష, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ బి.నాని, శివాజీ యూనివర్సిటీ కొల్హాపూర్ సలున్క ప్రజక్త మధుకర్ లు విజేతలుగా నిలిచారు. 76 కేటగిరిలో సావిత్రిబాయి పూలే పూణే యూనివర్సిటీ మానేతృప్తి సంజై, కాకతీయ యూనివర్సిటీ వి. సాహితీ, మంగుళూర్ యూనివర్సిటీ మంగళగంగోత్రి యశశ్విని బండారి లు విజేతలుగా నిలిచారు. 81 కేజీల కేటగిరిలో ఆంధ్రయూనివర్సిటీ సిహెచ్.శ్రీలక్ష్మి, యూనివర్సిటీ కాలికట్ అంజన శ్రీజిత్, సావిత్రిబాయి పూలే యూనివర్సిటీ పూణే పవర్ వైష్ణవి సంతోష్ లు విజేతలుగా నిలిచారు. 87 కేటగిరిలో సావిత్రిబాయి పూలే యూనివర్సిటీ పూణే కేదర్ యోగిత జగన్నాథ్, యూనివర్సిటీ ఆఫ్ కాలికట్ ప్రతిభ కుమారి ఎం.పి, ఆంధ్రయూనివర్సిటీ వై. చైత్న కుమారి లు మొదటి మూడు స్థానాలలో విజేతలు నిలిచారు. సాయంత్రం యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

ADIKAVI NANNAYA UNIVERSITY
SOUTH WEST ZONE INTER UNIVERSITY
WEIGHTLIFTING CHAMPIONSHIPS 2023-24
Venue: Indoor

SOUTH WEST ZONE INTER UNIVERSITY
WEIGHTLIFTING CHAMPIONSHIPS 2023-24
(Men & Women)
9th - 12th December
Venue: Indoor Stadium, Adikavi Nannaya U

WEIGHTLIFTING CH
9th - 12th
Stadium, Adikavi Nanna



బాపు

(సత్తిరాజు లక్ష్మీనారాయణ)

(డిసెంబర్ 15 బాపు జయంతి)

"కొంటె బొమ్మలబాపు
కొన్నితరములసేపుజి
గుండె ఊయలలూపు
ఓ కూనలమ్మ!"–
అన్నారు ఆరుద్రగారు.

ఎన్నో జోకులకి ఆయన గీసిన బొమ్మలు
కితకితలుపెట్టేస్తాయి
రసజ్ఞులకి!
జనార్దనాష్టకం వంటి పుస్తకాలకివేసిన
వర్ణచిత్రాలు–
సీతాకళ్యాణం వంటి సినిమా సెట్లకోసం
అలవోకగా గీసిన "గీతలు"–
శ్రీ శ్రీ ని 'శ్రీ స్కీం అనేసి కొయ్యగుర్రం పై
'ఊగుతున్న'
విప్లవకవి కారికేచర్–
విశ్వనాథ వారు పద్యం చదివేసి
(తనదే!) ఏం వ్రాశాడయ్యా కవి!
అని ఎదురుగా కూర్చున్న శ్రోత– విశ్వనాథకి
చెప్పటం– దానికి 'ఏకవీరడుం' అనే టైటిల్
ఉంచటం–
లెక్కకి అందని కార్టూన్లు–
అన్నీ కొంటెతనాలే!
ఎన్నితరాలైనా కళాభిమానుల గుండెల్ని
ఊపేసే బొమ్మలే!

ఆచార్య పొన్నపల్లి శ్రీరామారావు
నరసాపురం.
చిత్రం:అన్వర్

అపురూపమైన బాపు చిత్రాలు



నన్నయలో వికసిత్ భారత్‌పై అవగాహన కార్యక్రమం

Ideas For The Vision
VIKSIT BHARAT @2047

ఆదికవి నన్నయ యూనివర్సిటీ సెమినార్ హాల్ లో వికసిత్ భారత్ ఏ 2047 పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇన్చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య కె.శ్రీరమేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు మరియు ఎన్.ఎస్.ఎస్ విభాగ వాలంటీర్లు హాజరయ్యారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆన్లైన్ ప్రసంగాన్ని సమావేశంలో ప్రదర్శింప చేసారు. అనంతరం కె.శ్రీరమేష్ వివరాలను తెలియజేస్తూ దేశానికి సంబంధించిన ప్రణాళికలలో యువతను భాగస్వామ్యం చేయాలనే ఉద్దేశంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని చెప్పారు. దీనిలో భాగంగా నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య కె.పద్మరాజు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ రాజ్ భవన్ లో జరిగిన వర్క్ షాప్ కు హాజరయ్యారని తెలిపారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే లక్ష్యంతో భారత ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. దేశాభివృద్ధి, ఆర్థిక వృద్ధి, సామాజిక పురోగతి, పర్యావరణ స్థిరత్వం మరియు మంచి పరిపాలన వంటి అంశాలపై యువత ప్రణాళికలను, అభిప్రాయాలను పంచుకోవచ్చునన్నారు. వీసీ పద్మరాజు ఆదేశాల ప్రకారం విద్యార్థులంతా వికసిత్ భారత్ ప్రోగ్రామ్ పై ప్రత్యేక దృష్టిని సారించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ఆచార్య వై.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్స్ ఆచార్య డి.జ్యోతిర్మయి, డా.పి.విజయనిర్మల, డా.పి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్తమంతా నీలోనే....

నీలో అన్నీ ఉన్నాయి..
నీలో లేనిది అంటూ ఏమీ లేదు
నీలో ఒక కవి,ఒక శాస్త్రవేత్త, ఒక పరిశోధకుడు,
ఒక అన్వేషి ఉన్నాడు.
నీలో సప్త సముద్రాలు, పర్వతాలు,పక్షులు,చరాచర
సృష్టి అంతా దాగి ఉంది.
అయితే అవి పంజరంలో బంధింపబడి ఉన్న
పక్షిలా ఉన్నాయి
అందుకే నీ శక్తి నీకు తెలియడం లేదు
నీవు చేపలా నేలమీద ఈది,
జంతువులా చేతులను కూడా కాళ్ళలాగా వాడి
నాలుగింటి మీద నడిచావు
నెమ్మదిగా సూర్యచంద్రులు ఉండే ఆకాశాన్ని
చూశావు
నీ చుట్టూ ఉన్న ప్రపంచం గురించి ఒక్కొక్కటిగా
తెలుసుకున్నావు
పశుపక్ష్యాదులు భూకంపాల్ని,తుఫానుల్ని ముందే
తెలుసుకుంటాయి
అటువంటి శక్తులు కూడా నీలో చాలా ఉన్నాయి
నీవు అనుభవిస్తున్న ఈ సాంకేతిక సుఖాలన్నీ
నీవంటి వారి వల్ల వచ్చినవే
నువ్వు సంకల్పించాలే గాని. ..
నీ వల్ల కానిది,నీవు కాలేనిది అంటూ ఏమీ
ఉండదు
కానీ నువ్వు అనుకున్నది ఎందుకు సాధించలేక
పోతున్నావు
నీలోపల దాగి ఉన్న శక్తి చుట్టూ ఆవరించి ఉన్న
పొరలని ఛేదించి చూడు
నీ శక్తిని విడుదలచేయి
దాని ఫలితం చూడు....
ఆ ఫలితం ప్రపంచం నీ గురించి గొప్పగా
మాట్లాడుకునేంత గొప్పగా ఉంటుంది
ఒకసారి ప్రయత్నించి చూడు!

- బి.సుశాంత్ కుమార్

కేంద్ర పొగాకు పరిశోధనాసంస్థ అంతర్జాతీయ సదస్సు

ICAR- కేంద్ర పొగాకు పరిశోధనా సంస్థ, ఇండియన్ సొసైటీ ఆఫ్ టొబాకో సైన్స్ (ISTS) సహకారంతో "పొగాకు మరియు వాణిజ్య వ్యవసాయం కోసం సంసిద్ధత వైపు సరిహద్దులు" అనే అంశంపై డిసెంబర్ 14-16 తేదీలలో అంతర్జాతీయ సదస్సును నిర్వహించింది. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎన్టీఆర్ కన్వెన్షన్ సెంటర్ లో 14వ తేదీన ఈ అంతర్జాతీయ సదస్సు ప్రారంభమైంది. 'జయ జయ కృషి పరిషత్ భారత్‌కి అనే ICAR ప్రార్ధన గీతంతో ప్రారంభంకాగా ఆహ్వానితులు జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. సి టి ఆర్ ఐ డైరెక్టర్ మరియు ఇండియన్ సొసైటీ ఆఫ్ టొబాకో సైన్స్ ప్రెసిడెంట్, డాక్టర్ ఎం. శేషు మాధవ్ స్వాగతోపన్యాసం చేసి, అంతర్జాతీయ సదస్సు ప్రాముఖ్యతను వివరించారు. ఇది ICAR-CTRI & ISTSచే నిర్వహించబడిన రెండవ అంతర్జాతీయ సమావేశం.

గత 75 సంవత్సరాలుగా పొగాకు రైతుల పురోభివృద్ధికి CTRI ప్రశంసనీయమైన పరిశోధనలు చేసింది. సంస్థచే అభివృద్ధి పరచిన సాంకేతికతలు పరిజ్ఞానం పొగాకు ఉత్పత్తిని మరియు నాణ్యతను గణనీయంగా పెంచింది. తద్వారా విదేశీ మారక ద్రవ్యం పెరిగి భారతీయ ఆర్థిక వ్యవస్థలో పొగాకు పంట కీలక పాత్ర పోషించింది. పొగాకు పంటతో పాటు భారతదేశం ముఖ్యమైన వాణిజ్య పంటల ఉత్పత్తి మరియు ఎగుమతులలో ప్రముఖ స్థానంలో ఉంది. ఉత్పాదకత, నాణ్యత, విలువ జోడింపు మరియు ద్వితీయ వ్యవసాయాన్ని పెంపొందించడం ద్వారా వాణిజ్య పంటల ప్రపంచ ఎగుమతులలో భారతదేశం యొక్క స్థానం సుస్థిరం చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. పొగాకుతో పాటు మిరప, పసుపు, ఆముదం మరియు అశ్వగంధ అనే నాలుగు ముఖ్యమైన వాణిజ్య పంటలను చేర్చడం ద్వారా ప్రస్తుతం జాతీయ వాణిజ్య వ్యవసాయ పరిశోధనా సంస్థగా రూపుదిద్దుకుంది. అంతర్జాతీయ సదస్సు యొక్క చర్చలు వాణిజ్య వ్యవసాయంపై పరిశోధన కోసం భవిష్యత్తులో చేపట్టవలసిన పరిశోధనకు దిశా నిర్దేశం చేస్తాయని డా.మాధవ్ పేర్కొన్నారు.

అంతర్జాతీయ సదస్సుకు ఐసీఏఆర్-ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హార్టికల్చరల్ రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ సంజయ్ కుమార్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పరిశోధనలకు, వ్యాపారానికి పొగాకు ఒక నమూనా పంట అని, పరిశ్రమలకు, రైతులకు పరిశోధనా సంస్థలు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాలన్నారు. రైతులు, పరిశ్రమలు, పొగాకు బోర్డు మరియు ఇతర వాటాదారుల అవసరాలను తీర్చడానికి కేంద్ర పొగాకు పరిశోధనా సంస్థ కృషి చేస్తోంది. భారతీయ వ్యవసాయం సాంకేతిక మరియు శాస్త్రీయ ఆవిష్కరణల ద్వారా సంప్రదాయ వ్యవసాయం నుండి వాణిజ్య వ్యవసాయానికి దాని నమూనాను మార్చుకోవాలని డాక్టర్ సింగ్ ఉద్ఘాటించారు. భారతదేశం వాణిజ్య వ్యవసాయానికి అనుకూలమైన వాతావరణ వైవిధ్యాన్ని కలిగి ఉంది మరియు వాణిజ్య వ్యవసాయంలో భాగస్వామ్యం ద్వారా ప్రపంచానికి 'విశ్వ గురువు గా ' ఆవిర్భవించే అవకాశం భవిష్యత్తులో ఉందని తెలిపారు. పరిశ్రమలు, ఆర్థిక సంస్థలు, కెవికెలు మరియు ఇతర వాటాదారులు పాల్గొనాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రపంచ పోటీ మార్కెట్‌లో నిలదొక్కుకోవడానికి ఉత్పత్తి నాణ్యత అభివృద్ధి, ప్రాసెసింగ్, ప్యాకేజింగ్ మొదలైన వాటిలో నూతన ఆవిష్కరణలు అవసరం అని, పంటల ఉత్పత్తిలోనే కాకుండా విలువ పెంపుదలలోనూ యాంత్రీకరణ ముఖ్యమని ఆయన అభిప్రాయపడ్డారు.

ICAR- భారతీయ సుగంధ ద్రవ్యాల పరిశోధనా సంస్థ డైరెక్టర్ డా.ఆర్.దినేష్ మాట్లాడుతూ వాణిజ్య వ్యవసాయంలో ఫార్మాస్యూటికల్ మరియు న్యూట్రాస్యూటికల్ ఉపయోగాల కోసం రసాయన పదార్థాల వెలికితీత ఒక

ముఖ్యమైన అంశమని మరియు నానో ఫార్ములేషన్‌ల అభివృద్ధి ఈ విషయంలో గొప్పగా సహాయపడుతుందని అన్నారు. CTRI తన పరిశోధనా పరిధిని పెంచుకొని, ఇతర వాణిజ్య పంటలను జోడించడం అభినందనీయం అని పేర్కొన్నారు.

ఉద్యాన రంగం దేశీయ స్థూల ఉత్పత్తిలో 30.4% కాగా, ఇది భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి తోడ్పడుతుందని డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ టి.జానకీ రామ్ అన్నారు. పసుపు మరియు మిరప వంటి ఉద్యాన పంటలపై పరిశోధనలలో సి టి ఆర్ ఐ సంస్థ తో డాక్టర్ వైస్సార్ హార్టికల్చరల్ యూనివర్సిటీ సమన్వయము తో పనిచేస్తుందని, ఉద్యాన రంగం లో పరిశ్రమల ఏర్పాటు, మహిళా సాధికారత, నైపుణ్యాభివృద్ధి, విలువ గొలుసు (వేల్యూ చైన్) అభివృద్ధి మరియు ఆదాయ ఉత్పత్తిలో కీలక పాత్ర పోషిస్తుంది.

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.పద్మరాజు మాట్లాడుతూ, అధికారిక పరిశోధనలు మరియు విధానపరమైన జోక్యాల ద్వారా పరిష్కరించాల్సిన అనేక కారణాల వల్ల అధిక విలువ గల పంటలలో కూడా రైతులకు తమ వాటా పారితోషికం అందడం లేదని అన్నారు. వాణిజ్య పంటలు మౌలిక సదుపాయాలను, ఉపాధి అవకాశాలను సృష్టించడం వల్ల ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షిస్తాయని తెలియచేసారు.

ఐటిసి లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ జి. కృష్ణ కుమార్ మాట్లాడుతూ భారతదేశంలో పొగాకుకు 100 సంవత్సరాలకు పైగా వారసత్వం ఉందన్నారు. అయినప్పటికీ, ప్రపంచ పొగాకు ఎగుమతుల్లో భారతదేశం కేవలం 10% మాత్రమే భాగస్వామ్యం కలిగి ఉందని మరియు ప్రపంచ మార్కెట్‌ను అందుకోవడానికి ప్రకాశవంతమైన అవకాశాలు ఉన్నాయని. ప్రస్తుత ప్రపంచ పొగాకు ఎగుమతి మార్కెట్‌లో బ్రెజిల్, మలావి, జింబాబ్వే కీలక పాత్రలు పోషిస్తున్నాయి కనుక ఇటీవలి భౌగోళిక సమస్యల దృష్ట్యా ప్రపంచ ఎగుమతుల్లో భారతదేశానికి అపారమైన భవిష్యత్తు ఉందని తెలియచేసారు.

ICAR-ATARI, జోన్-X డైరెక్టర్ డాక్టర్ షేక్ ఎన్ మీరా వాణిజ్య వ్యవసాయంలో అధునాతన డిజిటల్ టెక్నాలజీల ప్రాముఖ్యతను వ్యక్తం చేశారు. పొలం నుంచి ఆహారం అండ్ వరకు విలువ గొలుసు (వేల్యూ చైన్) ప్రాముఖ్యతను తెలియచేసి, వాల్యూ చైన్‌లో బ్లాక్ చైన్ టెక్నాలజీని ఉపయోగించడం ద్వారా చిన్న కమతాలు కలిగిన రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు.

శ్రీ సిల్వేరియా లియాండ్రో, AOI, థాయ్‌లాండ్, మాట్లాడుతూ CTRI సంస్థ రైతుల సేవలో 75 సంవత్సరాల వేడుకలు జరుపుకుంటున్నందుకు తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. రైతులకు విజ్ఞానాన్ని బదిలీ చేయడం ద్వారా సి టి ఆర్ ఐ రైతుల సామాజిక ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందని, తన వాటాదారులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యాప్తి చేయడంలో CTRI సేవలను ఆయన ప్రశంసించారు.

వాణిజ్య పంటలలో విలువ జోడింపు ఆవశ్యకతను GPI జనరల్ మేనేజర్ శ్రీ ఎం. ప్రభాకరరావు నొక్కి చెప్పారు. పొగాకు పంటను అద్భుత పంటగా అభివర్ణించారు. భారత ఆర్థిక వ్యవస్థకు తోడ్పాటు అందించడంలో నిజమైన పాత్రధారులైన చిన్న మరియు సన్నకారు రైతుల ద్వారా సరసమైన ధరకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకు రావాలని తెలియచేసారు.

TII జనరల్ మేనేజర్ శ్రీ రాకేష్ కౌల్ పొగాకు పంట అత్యధిక ఎగుమతి సామర్థ్యాన్ని కలిగి, భారత ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర వహిస్తుందని, సంస్థ పరిశోధనలో అగ్రగామిగా ఎదిగిందని అభినందించారు. పరిశోధన సారాంశాల పుస్తకం మరియు సావనీర్‌లను గౌరవ అతిథులు విడుదల చేశారు. అంతర్జాతీయ సదస్సులో దేశంలోని నలుమూలల నుంచి శాస్త్రవేత్తలు, హార్టికల్చరల్, అగ్రికల్చరల్ యూనివర్సిటీల శాస్త్రవేత్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాంకేతిక సమావేశం-1లో వాణిజ్య విలువను పెంపొందించడానికి జెనెటిక్స్ మరియు జెనోమిక్ స్ట్రాటజీలో భాగంగా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ బయోటెక్నాలజీ, న్యూఢిల్లీ మాజీ డైరెక్టర్ డాక్టర్ పి.ఆనంద్ కుమార్ 'వాణిజ్య పంటలలో బయోటెక్నాలజీ ప్రాముఖ్యత' అనే అంశంపై ఉపన్యాసం ఇచ్చారు. నాబార్డు మాజీ చైర్మన్ డాక్టర్ గోవింద రాజులు చింతల 'సాంకేతిక అభివృద్ధి ద్వారా అధిక విలువ కలిగిన వ్యవసాయం - లాభదాయకత మరియు పర్యావరణ భద్రతకు కొత్త నమూనా' అనే అంశంపై ప్లీనరీ ఉపన్యాసం చేశారు. డాక్టర M. శేషు మాధవ్ 'భవిష్యత్తులో పొగాకు - వాణిజ్య వ్యవసాయంగా రూపాంతరం చెందడానికి సి టి ఆర్ఉ ఐ సంస్థ ఒక ప్రేరకం' అనే అంశంపై ప్లీనరీ ఉపన్యాసం చేశారు.

గూడెం క్యాంపస్‌లో ఓరియంటేషన్ ప్రోగ్రాం

తాడేపల్లిగూడెంలోని ఆదికవి నన్నయ యూనివర్శిటీ క్యాంపస్ లో కొత్త విద్యాసంవత్సరం ప్రారంభమైన సందర్భంగా అండర్ గ్రాడ్యుయేట్ (యుజి) మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ (పిజి) విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ మరియు ప్రిన్సిపాల్ ఆచార్య టి.అశోక్, వివిధ విభాగాలుచెందిన కోర్సు సమన్వయకర్తలు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి సుధాకర్ సభకు స్పూర్తిదాయకమైన ప్రసంగం చేశారు. అయన విద్య యొక్క పరివర్తన శక్తిని, పరిశోధన యొక్క ప్రాముఖ్యతను మరియు సమాజంలోని భవిష్యత్తు నాయకులను రూపొందించడంలో శ్రేష్టమైన ప్రవర్తన యొక్క కీలక పాత్రను తెలియజేసారు. అభ్యాసాన్ని కేవలం డిగ్రీని పొందే సాధనంగా కాకుండా, విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మకత మరియు బాధ్యతాయుత భావాన్ని పెంపొందించే జీవితకాల ప్రయాణంగా ఆయన విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థులు తమ విద్యా ప్రయాణంలో సమగ్రత మరియు సానుభూతి యొక్క విలువలను పొందుపరచాలని కోరారు. సవాళ్లను స్వీకరించడానికి, విభిన్న విద్యా మార్గాలను అన్వేషించడానికి విద్యార్థులను ప్రోత్సహించారు.

ADIKAVI NANNAYA UNIVERSITY CAMPUS
TADEPALLIGUDEM
STUDENT ORIENTATION PROGRAMME
2023

నన్నయ భారతికి సాహిత్య గ్రంథాలు బహూకరణ

రాజమహేంద్రవరం సదనం ఓరియంటల్ కళాశాలలో తెలుగు ఆచార్యులుగా సేవలందించిన ప్రముఖ సాహితీవేత్త, సహస్రావధాని, అవధాన రంగంలో విశేష కృషిచేసి ప్రస్తుత సాహిత్య రంగానికి ఎంతోమంది అవధాన శిష్యులను అందించిన డాక్టర్ ధూళిపాల మహాదేవమణి, వారి శ్రీమతి డాక్టర్ అన్నపూర్ణ దంపతులిరువురు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం కేంద్ర గ్రంథాలయంలో దాతలు సమర్పించిన పుస్తక భాండాగారమైన నన్నయభారతి కి తెలుగు,సంస్కృత భాషల్లోని ప్రాచీన,ఆధునిక సాహిత్యానికి సంబంధించిన సుమారుగా 800 గ్రంథాలను నన్నయభారతి కోఆర్డినేటర్ డా.తలారి వాసు కు అందించారు. తెలుగు విద్యార్థులకు, పరిశోధకులకు, సాహిత్య అభిమానులకు ఈ విలువైన గ్రంథాలు ఎంతగానో ఉపయోగపడతాయని, ఇందులో ఎన్నో అరుదైన గ్రంథాలు ఉన్నాయని, నిఘంటువులు వ్యాఖ్యాన గ్రంథాలు, పునర్ముద్రణలో లేని కొన్ని ప్రాచీన గ్రంథాలు ఉన్నాయని ఉపకులపతి ఆచార్య కె. పద్మరాజు అన్నారు. ఇటువంటి గ్రంథాలను విశ్వవిద్యాలయానికి అందించినందుకు వారికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె.పద్మరాజు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, కేంద్ర గ్రంథాలయ సమన్వయకర్త డా. పి. విజయనిర్మల, గ్రంథాలయాధికారి డా.టి.సింహాచలం కృతజ్ఞతలు తెలియజేశారు.

నన్నయ భారతికి భాషా శాస్త్ర గ్రంథాలు

ఇస్లాం శాంతి సందేశానికి సంబంధించిన అహ్మదీయ ముస్లిం సమితి సభ్యులు విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన సందర్భంలో విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థి అయిన ముహమ్మద్ దర్గా పాషా నన్నయ భారతికి భాషా శాస్త్ర గ్రంథాలను, ఇస్లాం శాంతి సందేశ గ్రంథాలను అందించారు. అహ్మదీయ ముస్లిం సమితి సభ్యులు నెమతుల్లాహ్ నవాజ్, సజీల్ గోరీ, షేక్ సుల్తాన్, మహమ్మద్ అక్బర్ నన్నయ భారతి గ్రంథాలయాన్ని సందర్శించి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో విద్యార్థులకు ప్రపంచశాంతికి సంబంధించిన అంశాలను అందించే సదస్సు లాంటిది ఏర్పాటు చేయవచ్చని ఆకాంక్షను వెలిబుచ్చారు.నన్నయ భారతి ఫ్యాకల్టీ అసోసియేట్ డా. కె. రాజరాజేశ్వరిదేవి నన్నయ భారతి తరపున వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

SOUTH WEST ZONE
INTER UNIVERSITY WEIGHTLIFTING
ADIKAVI NANNAYA UNIVERSITY

ADIKAVI NANNAYA UNIVERSITY
SOUTH WEST ZONE INTER UNIVERSITY
WEIGHTLIFTING CHAMPIONSHIPS 2023-24

WEIGHTLIFTING CHAMPIONSHIPS
(Men & Women)
9th - 12th December, 2023

SOUTH WEST ZONE INTER UNIVERSITY
WEIGHTLIFTING CHAMPIONSHIPS 2023-24